1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 141 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 05 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 141 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 05 April 2025 PAGES : 8 PRICE : 3/-


# తల్లిపై కేసు వేసిన కొడుకు వైఎస్ జగన్

- సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ సంతకాలు చేశారు
- నాడు సరస్వతి పవర్ షేర్లను విజయమ్మకు గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చాడు
- తనకు ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదు
- వక్ఫ్ బిల్లుకు లోక్ సభలో వ్యతిరేకం...రాజ్యసభలో అనుకూలం
- ఇదీ జగన్ రాజకీయం
- మీడియా సమావేశంలో ఏపి కాంగ్రెస్ చీఫ్ వై ఎస్ షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 4)

తన సోదరుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం విజయవాడలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కన్నతల్లి పై కోర్టులో కేసు వేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూ పై ఆ నాడు జగన్ స్వయంగా సంతకాలు చేశారని చెప్పారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా తనకు జగన్ ఇవ్వలేదని తెలిపారు. తమ తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారన్నారు. ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని పట్టుబడుతున్నారని మండిపడ్డారు. కన్నతల్లిపై కేసు వేసిన కొడుకుగా, మేనల్లుడు, మేనకోడలు ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి వంటి వారిని అడ్డం పెట్టుకుని తమ పై నిందలు వేశారని విమర్శించారు. జగన్‌కు ఆత్మీయులకన్నా ఆస్తులే ముఖ్యమనుకుంటున్నానని చెప్పారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో? లేదో? వైసీపీ వాళ్లు ఆలోచించాలని సూచించారు. జగన్ ద్వంద్వ వైఖరి మరోసారి బయటపడిందని షర్మిల అన్నారు. వక్ఫ్ బిల్లులో డబుల్ స్టాండర్డ్స్ చూపించారని విమర్శించారు. ఎన్డీయేకు బలం ఉన్న లోక్ సభలో బిల్లును వ్యతిరేకించి... కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతో రాజ్యసభలో వైసీపీ ఎంపీలు బిల్లుకు మద్ధతు తెలిపారని చెప్పారు. జగన్ తీరును జాతీయ మీడియా ఎండగడుతోందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మిగతా 2లో



## డిపోర్టేషన్ ఆపరేషన్.. అమెరికా నుంచి 682 మంది స్వదేశానికి..

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 4)



అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి డొనాల్డ్ ట్రంప్ .. అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి 682 మంది భారతీయులు బహిష్కరణ కు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. బహిష్కరణ ముప్పు పొంచి ఉన్న, సరైన పత్రాలు లేక న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న భారతీయులకు మద్దతుగా తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించారు. "ఈ బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కానీ వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి మిగతా 2లో

## 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 4)

రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ కొనసాగుతోంది. తాజాగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. వాటిలో 31 తెదేపా, 6 జనసేన, 1 భాజపా నేతలకు అవకాశం ఇచ్చారు. మిగిలిన మార్కెట్ కమిటీలకు త్వరలోనే ఛైర్మన్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రభుత్వం ప్రకటించింది. వాటిల్లో 37 తెదేపా, 8 జనసేన, 2 భాజపాకు కేటాయించారు.

## తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 4)



జనసేన ఎమ్మెల్సీ నాగబాబు తన తొలి అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలంలో ఈరోజు ఆయన పర్యటించారు. గొల్లప్రోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్న క్యాంటీన్ ను నాగబాబు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా అక్కడ కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ శ్రేణులు, జై జనసేన అంటూ జనసేన శ్రేణులు నినదించాయి.

అన్న క్యాంటీన్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీడీపీ నేత వర్మ ఫొటో లేదు. దీంతో ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎవరి పార్టీ జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు హడావుడి చేశారు. మరోవైపు ఈ కార్యక్రమానికి వర్మను ఆహ్వానించినప్పటికీ ఆయన దూరంగా ఉన్నారు. వేరే కార్యక్రమాలు ఉండటం వల్ల క్యాంటీన్ కార్యక్రమానికి తాను రావడం లేదని వర్మ తెలిపారు. మరోవైపు కార్యక్రమం ముగిసిన తర్వాత నాగబాబు కారు ఎక్కుతుండగా... జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే, నాగబాబు ఇవేమీ పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

# అక్రమ వలసలను నియంత్రించండి

## యూనస్‌కు ప్రధాని మోదీ సూచన

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 4)



బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో వీరి సమావేశం జరిగింది. గత ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రభుత్వంలో యూనస్ కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భారత ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇదే. ఓవైపు బీజింగ్–ఢాకాల మధ్య మిత్రత్వం పెరుగుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య చర్చలు జరగడం గమనార్హం. భేటీ సమయంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అక్కడే ఉన్నారు. ఈ భేటీపై భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రి స్పందిస్తూ "సుస్థిర, ప్రగతిశీల, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు ప్రధాని మోదీ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలే కేంద్రంగా ఉండే సంబంధాలకు భారత్ ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. ఇరు దేశాలు పరస్పర సహకారంతో సుదీర్ఘకాలం ప్రజలు పొందిన ఫలాలను గుర్తు చేశారు. వాస్తవిక దృక్పథంతో సాగే సానుకూల, నిర్మాణాత్మక బంధాన్ని న్యూదిల్లీ ఆకాంక్షిస్తోందని యూనస్‌కు వెల్లడించారు. అదే సమయంలో సరిహద్దులో అక్రమ వలసలను నియంత్రించాలని ప్రధాని కోరారు. ముఖ్యంగా సరిహద్దు భద్రత, సుస్థిరతను కాపాడేందుకు రాత్రి వేళల్లో చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు" అని మిస్రి వివరించారు. దీంతోపాటు బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతపై ఆందోళనను యూనస్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు.

ఈ భేటీ సందర్భంగా బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు యూనస్ భారత ప్రధాని మోదీకి ఓ పాత జ్ఞాపకాన్ని గుర్తుగా బహూకరించారు. 2015లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రధాని మోదీ చేతుల మీదుగా బంగారు పతకాన్ని ప్రొఫెసర్ యూనస్ అందుకొన్నారు. ఈ ఫొటోను తాజాగా ఆయన ప్రధానికి అందజేశారు. వాస్తవానికి మోదీతో భేటీ కోసం యూనస్ తరఫున బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ భారత్‌ను అభ్యర్థించింది. తాము భారత ప్రధానితో సమావేశం కోసం ఎదురుచూస్తున్నామని.. సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. షేక్ హసీనా దేశం వీడిన నాటినుంచి భారత్–బంగ్లా సంబంధాల్లో కొంత ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు ఆ దేశంలోని మైనార్టీల రక్షణపై న్యూదిల్లీ కూడా పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. దీనికితోడు ఇటీవల మహమ్మద్ యూనస్ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఈ పరిస్థితికి మరింత ఆజ్యం పోసింది. ఈ వ్యాఖ్యలను మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఖండించారు. ఈశాన్య రాష్ట్రాలకు రోడ్లు, రైళ్లు, జలమార్గాలు, గ్రిడ్‌లు, పైప్‌లైన్లు ఉన్నాయన్నారు. బిమ్‌స్టెక్ దేశాలకు ఇది కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా అభివర్ణించారు.



## నిర్దోషులను షర్మిల బలి చేయాలనుకుంటోంది: రోజా

### చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా మారారన్న రోజా

### వివేకాను చంపామన్న వారిని అప్రూవర్లుగా మార్చారని విమర్శ

### జగన్ ను ఇబ్బంది పెట్టడమే షర్మిల లక్ష్యమని మండిపాటు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 4)

ఒకరిపై పెంచుకున్న అసూయ, ద్వేషంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతిలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలుబొమ్మగా మారారని మాజీ మంత్రి రోజా విమర్శించారు. వివేకాను తామే చంపామని చెప్పుకున్న అసలు హంతకులను అప్రూవర్లుగా మార్చారని... వారికి బెయిల్ వచ్చేలా చేసి, నిరంతరం కాపాడుతూ, టీవీల్లో వారిని హీరోలుగా చూపిస్తున్నారని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వివేకా హత్య జరిగిందని చెప్పారు. కేసును సీబీఐకి అప్పగించాలని, విచారణను పక్క రాష్ట్రానికి మార్చాలని చెప్పారని... ఇప్పుడు అధికారంలో టీడీపీనే ఉన్నా తమపై పడి ఏడుస్తున్నారని అన్నారు.

వివేకా హత్య కేసులో నిర్దోషులను బలి చేయాలన్న ఆరాటం షర్మిలకు ఎందుకని రోజా ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు రూపొందించుకున్న కుట్రలో షర్మిల ఒక అస్త్రంగా మారారని విమర్శించారు. ఇందులో భాగంగానే నిర్దోషులపై బురద చల్లుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సొంత అన్న జగన్ ను ఇబ్బంది పెట్టడమే మీ అసలైన లక్ష్యమని అన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## తల్లి పై కేసు వేసిన కొడుకు వైఎస్ జగన్

కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, ఏపీసీసీ అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, విజయవాడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ కుర్షిదా, ఏపీసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## డిపోర్టేషన్ ఆపరేషన్.. అమెరికా నుంచి 682 మంది స్వదేశానికి..

వచ్చే రెమిటెన్స్ (విదేశాల నుంచి భారతీయులు పంపే డబ్బులు) పైఎలాంటి ప్రభావం ఉండదు" అని మంత్రి వెల్లడించారు.
అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే 'డంకీ' రూట్‌గా వ్యవహరిస్తుంటారు. ఇది పంజాబీ వాడుక భాష నుంచి వచ్చింది. అంటే ఎటువంటి ప్రణాళిక లేకుండా ఒకచోట నుంచి మరో చోటుకు వెళ్లడం. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు వసూలు చేస్తారు. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తారు.

# తిరుపతి స్విమ్స్ ఇన్‌స్టిట్యూట్‌కి జాతీయ ప్రాముఖ్యత హోదా ఇవ్వండి

### పార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)
రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్‌ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా పరిగణించాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు మంజూరు చేస్తుందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాల అభివృద్ధికి, నూతన పరిశోధన ప్రయోగశాలలు, వైద్య పరికరాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని అన్నారు. ఇందుకోసం గతంలో పలు మార్లు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిని కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్‌గా గుర్తింపు పొందడానికి అవసరమైన అర్హత ప్రమాణాలు, గత ఐదు సంవత్సరాలలో ఇలా గుర్తింపు పొందిన ఆరోగ్య సంస్థల జాబితా వివరాలు తెలుప వలసినదిగా కోరారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి గుర్తింపు కోసం ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలు అందాయా, అలా అందినట్లయితే హోదాను మంజూరు చేయడానికి పరిగణలోకి తీసుకొందా, గుర్తింపును మంజూరు చేయకపోవడానికి గల కారణాలు తెలుపగలరు అని ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాధానం ఇచ్చారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా లేదా పాక్షికంగా నిధులు సమకూర్చే విధంగా శాస్త్రీయ, సాంకేతిక విద్యాసంస్థలను పార్లమెంట్ చట్టం ద్వారా జాతీయ ప్రాముఖ్యత హోదా కలిగిన సంస్థగా ప్రకటించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ విదంగా ఎయిమ్స్, ఐఐటిలు, ఎన్ఐటిలు వంటి మొదలగు సంస్థలు "జాతీయ ప్రాముఖ్యత గల విద్యా సంస్థలు" గా పార్లమెంట్ చట్టం ద్వారా అధికారికంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు
తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ జాతీయ ప్రాముఖ్యత హోదా గుర్తింపు కోసం ప్రతిపాదనలు అందాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపామని తెలియజేశారు. కానీ స్విమ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన సంస్థ అని, ఈ హోదా కోసం పార్లమెంటులో చట్టం చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. వరుసగా 2020, 21, 24 సంవత్సరాలలో తమిళనాడు, బీహార్, హర్యానా రాష్ట్రాలలోని మధురై, దర్భంగా, రేవారి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లకు ఈ హోదా కల్పించబడిందని తెలియజేశారు

## మాణికల నాయకుడు అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ నన్నం పోతురాజు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 4)
మండలంలోని వీరేపల్లి గ్రామపంచాయతీ ఎస్టీ (యానాది) కాలనీలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అల్లుడు అయిన మాణికల నాయకుడు అకాల మరణం చెంది నందున వారి ఇంటి దగ్గర పార్థిదేహానికి నివాళు లర్పించి, శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులును పర్మార్శించి,తనప్రగాఢ సంతాపం తేలియ జేసినటువంటి మాజీ సర్పంచి నన్నం పోతురాజు అదేవిధంగా పార్ధియాత్రలో ,అంత్యక్రియలు పూర్తి అయ్యేంతవరకు కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.



## అల్లినగరం హైస్కూల్లో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కొమరోలు, ఏప్రిల్ 4)
మండలంలోని అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 5 శనివారం బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు ప్రకటించినందున ముందస్తుగా శు క్రవారం బాబు జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ





బాబు జగజీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడని విద్యార్థి దశలోనే మహాత్మా గాంధీ అహింస మార్గమును ఎంచుకొని 1930లో స్వాతంత్ర ఉద్యమం చేపట్టారని తెలిపారు. అంటరాని తనం నిర్మూలనకు ఎంతో కృషి చేశారని 50 సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసి భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని 1967లో డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారని 1968లో కాన్పూర్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ తో సత్కరించిందని కనుక భారతదేశ ప్రజలు గర్వించదగ్గ అమూల్య రత్నం బాబు జగజీవన్ రామ్ అని ఆయన ఆశయాలను భారతదేశ ప్రజలు విద్యార్థులు కొనసాగించాలని ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట నారాయణ, కోటేశ్వరరావు, చంద్రమోహన్, ప్రకాశరావు, శివరాం, సిబ్బంది పకీరయ్య, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర, కలశ శిలా ధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ఠ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 4)
ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలో శ్రీమత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర, కలశ శిలా ధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం



నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, మట్టం శ్రీనివాసులు, చాబోలు ఫణీంద్ర, ఈర్ణపాటి రమణ, దురుబేసుల శ్రీనివాసులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోశయ్య విగ్రహానికి ఉన్న విలువ రాజీవ్ గాంధీ విగ్రహానికి లేదా ?

### రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముక్కలు ముక్కలు చేసిన మున్సిపల్ అధికారులు దళిత నేత నీలం నాగేంద్రరావు మండిపాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
ఒంగోలు పట్టణం కబడ్డీ పాలెం సెంటర్లో 30 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూలదోయడం హేయమైన చర్య అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహం కూల్చివేత వెనక అవకాశవాదుల కుట్ర ఉందన్నారు. రహదారులపై అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా, ఒంగోలులో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు మొదలు కొణిజేటి రోశయ్య, పొట్టి శ్రీరాములు, ఇంకా అనేక దేవుడు విగ్రహాలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారన్నారు. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద రోడ్డుకడ్డంగా పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 20 అడుగుల విగ్రహం మున్సిపల్ అధికారులకు కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. రోశయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుడే అయినప్పటికీ, రోశయ్య కులానికి ఉన్న విలువ వల్లే, వైసిపి ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం వచ్చినా రోశయ్య విగ్రహాన్ని కూల్చలేదన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు రోశయ్య



విగ్రహం చుట్టూ కట్టిన గైడ్ వాల్ ను మాత్రమే తొలగించారన్నారు. రాజీవ్ గాంధీ కులానికి బెట్టు లేనందున 5 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు ముక్కలు ముక్కలు చేశారన్నారు. రాజీవ్ గాంధీని హత్య చేసిన ఎల్టీటీఈ తీవ్రవాదుల దాడిలో రాజీవ్ గాంధీ దేహమైనా కనిపించిందని, మున్సిపల్ అధికారుల దాడిలో రాజీవ్ గాంధీ విగ్రహం ఆనవాలు కూడా కనిపించలే దన్నారు. దళితులు నివసించే కబాడి పాలెంలో 30 ఏళ్ళ క్రితం



దళితులు ఏర్పాటు చేసుకున్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించటం దళితుల భావోద్వేగాలను గాయపరచటమే అన్నారు. ఒంగోలులో సుప్రీంకోర్టు ఆదేశాల కంటే అధికార పార్టీ నాయకుల మాటకే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని నీలం నాగేంద్ర మండిపడ్డారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

### తాగునీటి సమస్యలు తలెత్తకుండా

# ముందస్తు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశపు హాలులో వేసవిలో తాగునీటి సరఫరా పై, వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అందుకనుగుణంగా మున్సిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు వేసవిలో తాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవిలో జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. మండలస్థాయి అధికారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత తాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్‌కు మరమ్మత్తులు చేయించాలన్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాల్పులపై మందస్తుగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్, అధికారులతో సమీక్షిస్తూ, ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి గ్రామ పంచాయతీల్లో, మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలలోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, క్యాప్‌లు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడతో తుడవాలని, అనంతరం మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవా లన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో, అంగన్వాడీ కేంద్రాల్లో, స్కూల్స్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



4

# ప్రతి రైతుకు అధిక ఆదాయం పొందేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాలపై దృష్టి సారించి ప్రతి రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులతో సమావేశమై ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం ,దాని అనుబంధ శాఖల్లో వృద్ధి రేటు పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. రైతుల్లో కూడా ఈ విషయాలపై అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించా లన్నారు. డ్రోన్ వినియోగం ముందు డ్రోన్ వినియోగం తరువాత ఎంత పంట దిగుబడి వచ్చిందో వ్యవసాయ అధికారులు

4

# వచ్చే విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం

### 309 విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ

### రూ. కోటి 38 లక్ష మేర సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 4)

వచ్చే విద్య సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారి తల్లులకు ఏడాదికి రూ.15 వేలు చెప్పును ప్రభుత్వం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో పాఠశాల విద్యను దేశంలో నం. 1 స్థానంలో నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నాడు 309 మంది విద్యార్థినులకు ఉచితంగా కొత్త సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ సాయంతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా వారికి చదువుల వైపు ప్రోత్సాహించినట్లవుతుందని అన్నారు. వివిధ కారణాల వల్ల పాఠశాల విద్యకు దూరమయ్యే బాలికల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గతంలో ఇదే పాఠశాలలో కొంత మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేశామని చెప్పిన మంత్రి... విద్యార్థుల కోరిక మేరకు నేడు అందరికీ పంపిణీ చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం... విద్యా వ్యవస్థకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే ఒక రోల్ మోడల్ గా నిలిపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని హితోపదేశం చేశారు. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ ప్రతినిధులతో పాటు విద్యా శాఖకు చెందిన అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**రూ.1.38 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ :** అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పరిధిలో శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజా వేదికను నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 89 మంది లబ్ధిదారులకు రూ.1.38 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా... కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడి కృషి చేస్తోందని వెల్లడించారు. సీఎం సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఎంతో మందికి అండగా నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)



# 902 ఇళ్లకు పూర్తయ్యింది ఒక్కటే

### ఒకటిన్నర అడుగు లోతులో పిల్లరా..?

బేస్ మట్టానికి పిల్లర్‌కు కనెక్షన్ లేకుండానే నిర్మాణాలు

చిట్టేపల్లి తిప్పపై కాలనీ నిర్మాణంలో చిత్ర విచిత్రాలు

వైసీపీ పాలనలో జరిగిన దోపిడీకి పరాకాష్టగా పొదలకూరులోని చిట్టేపల్లి తిప్ప కాలనీ

అవాక్కయిన మంత్రి కొలుసు, ఎమ్మెల్యే సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4) వైసీపీ హయాంలో జగనన్న కాలనీలో 902 ఇళ్ళకు గాను ఒక్క ఇళ్ళు మాత్రమే పూర్తి కావడం పట్ల రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారతి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు (తరువాయి 4లో...)

# బడి వయస్సు పిల్లలందరూ బడిలో ఉండేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)



బడి వయస్సు పిల్లలందరూ బడిలో ఉండేలా, వారిలో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన జిల్లా స్థాయి బంగారు బాల్యం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెలలో పాఠశాలలు ముగుస్తున్నందున పిల్లలందరూ వేసవి సెలవుల అనంతరం తిరిగి వచ్చేలా ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టరు దిశా నిర్దేశం చేశారు.



డ్రాపవుట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఎవరైనా పిల్లలు బడి మానివేస్తే అందుకు గల కారణాలను కూడా నిర్దిష్టంగా పరిశీలించాలన్నారు. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలలో అవసరమైన టాయిలెట్లు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 7వ విడత పోషణ్ పక్వాడా కార్యక్రమం ఉన్నందున పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. కిషోరి బాలికల ఆరోగ్యం, ఆహార, జీవన శైలి, వ్యక్తిగత పరిశుభ్రతపైన ప్రత్యేక అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పాఠశాలలో అయితే ఈ దిశగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మహిళా టీచర్లను గుర్తించాలని చెప్పారు. డ్రాపవుట్ పిల్లలు ఉన్నట్లయితే వారికి కూడా ఆయా విషయాలలో అవగాహన కల్పించేలా ప్రత్యేక మెంటార్లను గుర్తించాలన్నారు. రక్తహీనత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు లేని చిన్న పిల్లలకు సత్వరమే వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బంగారు బాల్యం సాధన దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బంగారు బాల్యం కార్యక్రమానికి స్కోచ్ అవార్డు వచ్చినందుకు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కలెక్టరును సన్మానించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ హేనా సుజన్, ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, డిఎంఅండ్‌హెచ్ఓ వేంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, బిసి సంక్షేమ అధికారి అంజల, (తరువాయి 4లో...)

షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


## ముస్లిం వక్ఫ్ బోర్డు ఆక్రమిత స్థలాలను రక్షించడమే బాధ్యత

**అధికారులు అందుబాటులో లేక పోవడంతో దస్త్రాలు పరిశీలించి వెనుదిరిగిన అధికారి**
**త్వరలో అధికారులతో కమిటీ ఏర్పాటు**
**వక్ఫ్ బోర్డు స్థలాలను పరిరక్షించాలని బోర్డు ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు**
**సభ్యుల వినతి మేరకు అధికారి పర్యటన**
**డిప్యూటీ కలెక్టర్ పార్థసారథి**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 4)
పొదిలి పట్టణంలో ముస్లిం వక్ఫ్ బోర్డు స్థలాలు పెద్ద మొత్తంలో ఆక్రమణకు గురై క్రయ, విక్రయాలు జరుగుతున్నాయని కమీటి వారు ఉన్నత న్యాయస్థానాన్ని సంప్రదించారు.



న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు కమీటి ఆధ్వర్యంలో స్థల పరిశీలనకు డిప్యూటీ కలెక్టర్ పార్థసారథి శుక్రవారం పరిశీలనకు వచ్చారు. అధికారులు అందుబాటులో లేక పోవడంతో కేవలం దస్త్రాలు పరిశీలించి డిప్యూటీ కలెక్టర్ వెనుదిరిగారు. తొలుత స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వక్ఫ్ బోర్డు అధికారులు, కమిటీ సభ్యులతో చర్చించారు. త్వరలో మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, వక్ఫ్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసి భూములు అన్యాక్రాంతం కాకుండా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలు ఎవరైనా వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమించినా, లావాదేవిలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జిగా జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ బాధ్యతల స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్-ఇంచార్జిగా జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లాల జాయింట్ కలెక్టర్లను పర్సన్-ఇంచార్జిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శుక్రవారం జిల్లా గ్రంథాలయం సంస్థ పర్సన్-ఇంచార్జిగా సంయుక్త కలెక్టర్ ,జిల్లా అదనపు మేజిస్ట్రేట్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థకు జిల్లాలోని కార్పోరేషన్, మునిసిపాలిటీలు, గ్రామ పంచాయితీల నుంచి రావాల్సిన గ్రంధాలయ సెస్సు, బకాయిలు వసూలకు చర్యలు తీసుకొంటామని, గ్రంధాలయ అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తానని సంయుక్త కలెక్టర్, జిల్లా అదనపు మేజిస్ట్రేట్ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. జిల్లాగ్రంథాలయ సంస్థ పర్సన్-ఇంచార్జి , సంయుక్త కలెక్టర్ ,జిల్లా అదనపు మేజిస్ట్రేట్ రోణంకి గోపాలకృష్ణని, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. గ్రంథాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 4)
తుమ్మకోట శివారు గ్రామమైన కొత్తగంగరాజుపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి అమ్మవార్ల దేవాలయాల ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా సాగింది. ఈ ప్రతిష్ట మహోత్సవాల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాచర్ల నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి జరగాలని అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని , అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బడి వయస్సు పిల్లలందరూ బడిలో ఉండేలా చూడాలి



గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారధి, దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, డిఈఓ కిరణ్ కుమార్, డిపిఓ వెంకట నాయుడు, జడ్పీ సిఈఓ చిరంజీవి, కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్ గాయత్రి దేవి, డిసిహెచ్ఎస్ సూరిబాబు, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, డిఆర్‌డిఏ పీడీ నారాయణ, డిసిపిఓ దినేష్ కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, బంగారు బాల్యం నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, ఎస్ఏఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆర్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం మాధురి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, పశు సంవర్ధక శాఖ జేడి డాక్టర్ బేబి రాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.



## 902 ఇళ్లకు పూర్తయ్యింది ఒక్కటే

ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శుక్రవారం హౌసింగ్ ఎండీ రాజాబాబుతో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు చిట్టేపల్లి తిప్పకాలనీని సందర్శించారు. కాగా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలను చూసి మంత్రి కొలుసు పార్థసారథి విస్తుపోయారు. ఒకటిన్నర అడుగు లోతులో పిల్లర్, బేస్ మట్టానికి పిల్లర్‌కు కనెక్షన్ లేకుండానే నిర్మాణాలు చేపట్టడం చూసి మంత్రి, ఎమ్మెల్యేలు అవాక్కయ్యారు. అపారమైన గ్రావెల్ సంపద కలిగిన చిట్టేపల్లి తిప్పకు మర్రిపల్లి నుంచి 2 కోట్ల విలువైన గ్రావెల్ తోలారని, ప్లాట్ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల విషయంలోనూ అక్రమాలు జరిగాయని బాధితులు మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. 902 ఇళ్లకు గాను పూర్తయింది ఒక్క ఇల్లేనని తేలడంతో వైసీపీ పాలనలో జరిగిన దోపిడీకి పరాకాష్టగా పొదలకూరులోని చిట్టేపల్లి తిప్ప కాలనీ నిదర్శనమని మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే సోమిరెడ్డి అభిప్రాయపడటం వారి వంతైంది.





## వచ్చే విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం








## ప్రతి రైతుకు అధిక ఆదాయం పొందేలా కృషి చేయాలి

సమగ్రంగా పరిశీలన చేసి నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సేంద్రియ ఉత్పత్తులను పెంచడమే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ విధానంలో ప్రకృతి వ్యవసాయం అవలంభించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి మంచి అవకాశం ఉందని, అందుకనుగుణంగా ఉద్యాన శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రోటెన్షియల్ ఏరియాను గుర్తించి ఉద్యాన పంటల అభివృద్ధి పై రైతులను ప్రోత్స హించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో సుక్ష్మ సేద్యం విధానాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచడానికి ఏఏ చర్యలు తీసుకోవాలి, ప్రస్తుతం పాడి పశువులపై కుటుంబానికి ఎంత ఆదాయం వస్తుంది, తదితర విషయాలను సమగ్రంగా విశ్లేషణ చేసి నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ సదుపాయాలపై కూడా నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, పశుసంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, ఆర్టికల్చర్ అధికారి గోపి చంద్, ఏపీ ఎంఐపి పిడి శ్రీ రమణ, ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ వేధింపుల కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం

**గత శనివారం వరకు నెల్లూరులోనే కాకాణి గోవర్ధన్‌రెడ్డి**
**అయినా నోటీసులు ఇవ్వడానికి రాని పోలీసులు**
**పండగ రోజున హైదరాబాద్‌లో కుటుంబంతో ఉన్నప్పుడు హడావుడి**
**ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బలమైన గొంతులను నొక్కేసే కుట్ర ఇది**
**మీడియాలో తేల్చి చెప్పిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)
టీడీపీ కూటమి ప్రభుత్వ కుట్ర రాజకీయాలకు పరాకాష్టగా తప్పుడు వాంగ్మూలంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ధ్వజమెత్తారు. ఉగాది పండగ కోసం తన కుటుంబంతో కలిసి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లినప్పుడు, కావాలనే ఆయన ఇంటికి నోటీసు అంటించి మర్నాడే విచారణకు రమ్మనడం అత్యంత హేయమని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆక్షేపించారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో ఎప్పుడూ చూడని వికృత రాజకీయం, నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా సీనియర్ నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఈ వికృత రాజకీయాలు చూసి అన్ని వర్గాల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కాలని కూటమి ప్రభుత్వం ఈ వికృత రాజకీయాలకు పాల్పడుతోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టి మళ్లించాలని ప్రయత్నం చేస్తోంది. కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, వారి ప్రజా వ్యతిరేక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతుంటే ఓర్చుకోలేక మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుని ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబం దశాబ్దాలుగా నెల్లూరు రాజకీయాల్లో ఉంటోంది. అలాంటి వ్యక్తిని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టాలని చూస్తోంది. ఇలా అక్రమ కేసులు బనాయించి వైయస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను అడ్డుకోవాలని చూడటం అవివేకమే అవుతుంది. కాగా, తాము ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు.

రాజకీయ వేధింపుల కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం రాజకీయంగా ఎదుర్కోలేని వ్యక్తులను వేదించడం కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం చేస్తున్నారని ఇలా చేయడం వలన ఎస్సీ, ఎస్టీలు బయట ప్రపంచంలో తప్పు చేసిన వారిలాగా తలెత్తుకోలేక పోతున్నారని అన్నారు. ఇలా చేయడం వలనే ఈ మధ్య కాలంలో సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కఠినతరం చేసిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు బయట ప్రపంచంలో అవమానాలు పడకూడదని రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ద్వారా రక్షణ కల్పిస్తే రాజకీయ నాయకులు రాజకీయ వేధింపుల కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం చేయడం వలన ఆ చట్టం మీద గౌరవం పోయేలా చేయడంతో పాటు నిజంగా ఇబ్బందులకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీలకు ఆ చట్టం ఉపయోగపడకుండా పోయే ప్రమాదం వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కార్మికులను 62 ఏళ్ల వరకు కొనసాగించాలి

## సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి టి మహేష్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

ఒంగోలు నగరపాలక సంస్థలో విభాగాల పని చేస్తున్న కార్మికులను 62 ఏళ్ల వరకు కొనసాగించాలని, స్థానిక సంస్థల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ నందు పారిశుధ్య 5 మాస్టర్ పాయింట్ల వద్ద శు క్రవారం ఉదయం ఐదు గంటలకు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి టి. మహేష్ మాట్లాడుతూ పారిశుధ్య, ఇంజనీరింగ్ వివిధ విభాగాల్లో గత 20 ఏళ్ల నుంచి కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.గత 2024వ సంవత్సరం 16 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆప్కాసులో ఉన్న కార్మికులను కూడా 62 సంవత్సరాలు వయస్సు పరిమితి రిటైర్మెంట్ చేస్తామని, రాతపూర్వక హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పది సంవత్సరాల సర్వీస్ ఉన్నవాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పెన్షన్ 4000 రూపాయలు చెల్లిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇస్తామని రాతపూర్వ హామీలు గత ప్రభుత్వం ఇచ్చింది. ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులు సమ్మె శిబిరాలకు వచ్చి రానున్న రోజుల్లో మన ప్రభుత్వం వస్తుంది, మంచి రోజులు వస్తాయని కార్మికులు సమ్మెకు మద్దతు తెలుపుతూ అధికారంలోకి రావడంతోటే మెరుగైన జీతాలు మెరుగైన జీతాలు ఇస్తామని ఉపన్యాసాలు చెప్పారు. నేడు కూటమి ప్రభుత్వం టిడిపి జనసేన బిజెపి పార్టీలో ఆప్కాస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ వయసు పరిమితి 60 సంవత్సరాలు మాత్రం వర్తింపచేస్తుందని ప్రభుత్వాలు జీవోలు సర్కులర్ జారీ చేసి మార్చి 31వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికుల్ని విధులను ఆపడం జరిగింది ,అందులో భాగంగానే ఒంగోలు నగరంలో 18 మంది కార్మికుల్ని విధులు ఆపారు వెంటనే విధులు ఆపిన కార్మికుల్ని 62 ఏళ్ల వరకు కొనసాగించాలి లేనిపక్షంలో వారి కుటుంబ సభ్యులకి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్, ప్రైవేటు ఏజెన్సీని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేదా మెరుగైన వేతనాలు ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు 62 సంవత్సరాలు కొనసాగించకుండా కార్మికులు విధులను ఆపితే కార్మికులందరూ ఐక్యంగా పోరాటానికి సన్నద్ధమవుతారని తెలియజేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించటలో అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని వెంటనే జోక్యం చేసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఏర్పాటు చేయాలని, కార్మికులకు పనిముట్లు గ్లౌజులు, మాస్కులు ,డబ్బాలు, పుష్కార్డులు ,దంతెలు, చీపులు సేఫ్టీ మెటీరియల్ సబ్బులు, చెప్పులు ప్రతినెల రెగ్యులర్గా ఇవ్వాలని. అలాగే గత ఐదు మాసాలు నుండే విధులను ఆపిన మేస్త్రిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మేస్త్రిగా ఉన్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని లేని పక్షంలో కార్మికులు అందర్నీ కలిసికట్టుగా కలుపుకొని పోరాటానికి తెలియజేశారు, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని సర్వే చేయడం జరుగుతుంది. కావున అద్దె ఇంట్లో ఉన్న కార్మికులకు రెండు సెంట్లు స్థలాలు ఇళ్ల స్థలాల కేటాయించాలని .గత 20 సంవత్సరాలు ఉంటున్న నివాస కాలనీలో మున్సిపాలిటీ కార్మికుల నివాసం ఉంటున్న కాలనీలకు సిమెంట్ రోడ్లు ,సైడు కాలువలు ,కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కె .శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రతలు బాగా పెరిగాయి ఉష్ణోగ్రతలు ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు తీవ్రంగా ఉంటాయని వాతావరణ పరిశోధనలు చెప్తున్నారు దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కార్మికులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పని, ఉదయం 5:30 గంటలకు మధ్యాహ్నం 3:00 గంటలకు మస్ట్ మార్చాలని అట్లాగే ,అన్ని మాస్టర్ పాయింట్లు వద్ద మంచినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కార్మికులకువడదెబ్బ తగిలి న వాడు దెబ్బ తగిలిన కార్మికుల్ని తెల్ల టోపీలు ,కద్దరఖండవులు ఇవ్వాలని. వడదెబ్బ తగిలిన కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని మరియు కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని చెప్పేసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు కే సామ్రాజ్యం నగర అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహ ,టి విజయమ్మ నాయకులు రత్నకుమారి, ఎం బాబు, ఆర్ శ్రీనివాసరావు, కె మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు..




# ఘనంగా మర్రిపూడి ప్రాథమిక పాఠశాల 102 వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఏప్రిల్ 4)

మండల కేంద్రమైన మర్రిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల( జనరల్) వార్షికోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కే పద్మజ ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెబ్బ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 102 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాథమిక పాఠశాలలో ఇలాంటి వార్షికోత్సవ వేడుకలు



జరుపుకోవడం విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు పండుగ వాతావరణంను తలపించిందన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యాభ్యాసం చేయించాలని, తల్లిదండ్రులను కోరారు. చిన్న వయసులో ఉన్న తమ పిల్లలు ప్రాథమిక విద్యను అభ్యసించడంతోపాటు సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించే విధంగా మా పిల్లలచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నటించేలా చేయడం మంచిదన్నారు. పూర్వపు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారు. పూర్వపు ప్రధానోపాధ్యాయులు బిఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ ఈ పాఠశాల నూతన భవనం నిర్మించేందుకు స్థల దాతలైన గ్రామస్తులకు గ్రామ నాయకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ నరసయ్య వైస్ చైర్మన్ కోటేశ్వరి, ఉపాధ్యాయినిలు బి ఎల్ ఎన్ లీలావతి, ఆశాలత నజ్మా, లక్ష్మీ రాజ్యం, అంగన్వాడీ టీచర్స్ సుధేష్ణ, హైమావతి విద్యార్థినీ ,విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# అప్రమత్తమైన ప్రకాశం రైల్వే పోలీస్ యంత్రాంగం అదనపు బలగాలతో ప్రత్యేక చర్యలు

## రైల్వే ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)



నెల్లూరు జిల్లా అల్లూరు వద్ద సిగ్నల్ ట్యాంపరింగ్ ద్వారా జరిగిన రైల్వే దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని ప్రకాశం జిల్లా రైల్వే పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైందని రైల్వే ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్ అన్నారు. ఒంగోలు నగరంలోని రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా నేరాలు జరుగుతుంటాయని, ఆ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేకమైన విభాగాలను ఏర్పాటు చేసి గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రయాణికులు తమ విలువైన బంగారు ఆభరణాలు ప్రయాణించే సమయంలో జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఒకవేళ విలువైన వస్తువులు తీసుకొని వస్తే వాటిని కాపాడుకునేందుకు నిద్రపోకుండా మేల్కొని ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. స్టువర్టుపురం నుంచి తేట్టు వరకు 110 కిలోమీటర్ల రైల్వే సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో ప్రత్యేక బందోబస్తు చేపడుతున్నామన్నారు. ఇప్పుడు ఉన్న సిబ్బంది కంటే అదనపు బలగాలను కూడా రప్పించి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతిరోజు రైల్వే స్టేషన్లో తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందినవారు అనుభవం కలిగిన వ్యక్తులు ఇలాంటి నేరాలు పాల్పడుతున్నారని ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే 139కి తెలియజేస్తే పోలీసు యంత్రాంగం అప్రమత్తమై నేరాలు నివారించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నేరాలు నియంత్రించేందుకు ఇప్పటికే రైల్వే పోలీస్‌లు రాత్రి సమయాల్లో ప్రత్యేకమైన బీట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు కూడా పోలీసులకు సహకారం అందించాలని వారు తెలిపారు.




# తాగునీటి సమస్యపై స్పందించకుంటే ఊరుకోను

## ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 4)

మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఎటువంటి తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐదు మండలాల ఎస్‌డబ్ల్యూవోలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా కట్టుదిట్టమైన చర్యలు ఆయన తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని నీటి మోటర్లుకు ఎటువంటి విద్యుత్ అంతరాయం, మరమత్తులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో ఎటువంటి అడ్డంకులు ఉన్నా.ఏ సమయంలోనైనా నేరుగా తనకు కాల్ చేసి, సంప్రదించాలని స్పష్టం చేశారు. త్వరలో రూరల్ డ్రింకింగ్ వాటర్ సరఫరాకు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో మారుమూల గ్రామాలు, తండాలలో సైతం కుళాయిల ద్వారా రక్షిత మంచి నీటిని అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు.

# మండలంలో రూ.8.10 కోట్లతో పనులకు శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 4)

కొండపి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో 2025-2026 సంవత్సరానికి రాబోయే మూడు నెలల్లో రూ.8.10 కోట్లతో వివిధ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఓ రామాంజనేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాబోయే మూడు నెలలలో పశువుల నీటితోట్లు 30, రైతుల పొలాలలో పంటకుంటలు 285 (ఒక్కో గ్రామ పంచాయతీకి 15 చొప్పున), పంటకాలువలు పూడికతీత, కొత్త పంటకాలువలు తీయుట (100 కిలో మీటర్లు), ఇరిగేషన్ చెరువులలో పూడికతీయు పనులు చేపట్టేందుకు 2,70,00 పనిదినాలకు ఈ రూ.8.10 కోట్లు నిధులతో పనులు చేపడతున్నట్లు ఆయన తెలిపారు.

# కంది, మినుము కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఏవో బుజ్జిబాయి





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 4)

మండలంలో మండల వ్యవసాయ అధికారిణి కె.బుజ్జిబాయి పెద్దారవీడులోని కంది, మినుము కొనుగోలు కేంద్రాలకు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎంతమంది రైతులు వచ్చి అమ్ముకోవడం జరిగిందో మొత్తం పరిశీలించారు. రైతులకు ఏమైనా ఇబ్బంది ఉంటే తక్షణమే చెప్పమని చెప్పారు. అదేవిధంగా రైతులందరికీ 2024-25 ఖరీఫ్, రబీ కంది పంటలకు గిట్టుబాటు ధరగా రు.7550 క్వింటా , మినుము రు.7400 క్వింటా నిర్ధారించారు. ఈ రోజు వరకు పీఏసీఎస్‌లో మొత్తం 27టన్నులు ఏపీ మార్కెట్ ఒంగోలుకి పంపడం జరిగింది. అదేవిధంగా రైతులకి మద్దతు ధరలకు అమ్ముకునే రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సీఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని, మండలానికి కేటాయించిన పీఏసీఎస్‌ల వద్ద విక్రయించుకోవచ్చని నిర్ధారించారు.

# ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 4)
మల్లవరం గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ దైవిక కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూమి పూజ చేసి, ఆలయ



నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్టీ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పార్టీ నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే సంపూర్ణ ఆరోగ్యం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 4)
ప్రకృతి వ్యవసాయం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మార్కాపురంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులపై శుక్రవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరం అని, పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడులు సాధించవచ్చున్నారు. వెలుగు సిబ్బంది సహకారంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసికట్టుగా ప్రకృతి వ్యవసాయంపై మరింత విస్తృతంగా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ తయారుచేసి ప్రతి గ్రామ సంఘం పరిధిలో స్వయం సహాయ సహకార సంఘాల ద్వారా ప్రతి రైతు సాగు చేయబడు మొత్తం విస్తీర్ణము ,పంట పేరు నమోదు చేయాలన్నారు. పంట నమోదు చేస్తే ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లక్ష్యంతో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి హార్టికల్చర్ ఆఫీసర్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ, రవీంద్రారెడ్డి, వివోఏలు, వివిఏలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల ఎగుమతుల పై మాగుంట ప్రశ్న




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
గత ఐదేళ్లలో దేశం నుండి ఎగుమతి చేసిన, ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్న ప్రధాన ఉద్యాన పంటలు, వాటి ఉత్పత్తుల పరిమాణం, విలువ, ప్రధాన దేశాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, జితిన్ ప్రసాద సమాధానమిస్తూ మొత్తం వ్యవసాయ ఎగుమతులు రికార్డులను ప్రభుత్వం నిర్వహిస్తుందని, రాష్ట్రాల కోడ్లు ఆధారంగా ఎగుమతి దారులు ఇచ్చిన బిల్లుల ఆదారంగా రాష్ట్రాల ఎగుమతి లెక్కలు ఉండుటచే రాష్ట్రాల వ్యవసాయ సరుకుల ఎగుమతుల వివరాలు అందుబాటులో లేవని తెలిపారు. 2019-20 నుంచి 2023-24 వరకు 9,467.73 యు.ఎస్.మిలియన్ డాలర్ల విలువ గల 2,27,038 టన్నులు ప్రధాన ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, విత్తనాలు మరియు పూలు మన దేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతి జరుగగా, అదేకాలంలో 12,835.93 యు.ఎస్.మిలియన్ డాలర్ల విలువ గల 1,55,706 టన్నులు దిగుమతి జరిగిందని తెలిపారు. యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్, మలేషియా, అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మన దేశం నుంచి ప్రధాన ఉద్యాన పంటలు ఎగుమతి జరుగగా, అదేకాలంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆఫ్ గనిస్తాన్, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, ఇరాన్, చీలే ,ఇరాక్ దేశాల నుంచి మన దేశానికి దిగుమతి జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.

# వైభవంగా చందనమాల్ ప్రారంభోత్సవం


















(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 4)
మహానగరాలకు ధీటుగా పొదిలి పట్టణంలోని కాలేజీ రోడ్డులో శుక్రవారం వైభవంగా గోళ్ళ బ్రదర్స్ వారి చందన మాల్ ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పెండ్లి పట్టుచీరలు కావాలంటే అందరం సుదూర ప్రాంతాలకు వెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు చందన మాల్ లో అన్ని రకాల పెండ్లి పట్టుచీరలు సరసమైన ధరలలో లభిస్తున్నాయని, వీటిని ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను ఈ ప్రాంత ప్రజానీకాని అనువైన ధరలలో అందించి ప్రజల మన్ననలు అందుకుని వ్యాపారం దినదినాభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం గునుపూడి భాస్కర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ఒగ్గు మహేంద్ర, ఉడుముల పిచ్చిరెడ్డి, ఉడుముల వరలక్ష్మమ్మ, ఆవుల తిరుపతమ్మ, గుంటూరి అనురాథ, చందన మాల్ ప్రొప్రైటర్లు గోళ్ళ సుబ్రహ్మణ్యం, గోళ్ళ బాబురావు, గోళ్ళ శేషగిరిరావు, బంధువులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పై విచారణ జరపాలి ఎంపిటిసిల డిమాండ్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 4)



గత వైసీపీ పాలనలో సిఎస్‌పురం మండలంలో అవినీతికి అంతే లేకుండా పోయిందని ఎంపిటిసి సభ్యులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆరోపించారు. సిఎస్‌పురం మండల పరిషత్ సమావేశం శుక్రవారం ఎంపిపి మాడమంచు వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపిపి చెన్నపురాయునిపల్లి పంచాయతీలో పనులు చేయకుండానే రూ.70 లక్షల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. మండల పరిషత్ నిధుల దుర్వినియోగం పై పూర్తి స్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. జలజీవన్ మిషన్‌లో కూడా అవినీతి రాజ్యమేలిందని ఆరోపించారు. పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ మండలంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యల పై నాయకులు, ప్రజాప్రతినిధులు ఏకరువు పెట్టారు. శిధిలావస్థ స్కూలు భవనాలకు కొత్త భవనాలు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఉపాధి హామీ నిథులతో పనులు చేయకుండానే రూ.3 కోట్ల నిధులు స్వాహా చేయడంతో ఆయనను ఆదర్శంగా తీసుకుని ఎంపిపి, ఇతర నాయకులు మరింత అవినీతికి పాల్పడ్డారని సభ్యులు ఆరోపించారు.

**ప్రజాదర్బార్‌లో 101 అర్జీలు**

మండల సమావేశం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి 101 అర్జీలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ అర్జీలలో ఎక్కువ భాగం రెవిన్యూ సమస్యలపైనే ఇవ్వడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే 10 రోజుల్లోగా ప్రతి అర్జీదారుడి సమస్య పై స్పందించి వారికి సమాధానం చెప్పాలని డిప్యూటీ తహశీల్దార్‌ను ఆదేశించారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. డిజిపేటకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనా స్థలం లేక నిర్మాణం జరగలేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే డిజిపేటకు సమీపంలో ప్రభుత్వ స్థలం పట్టాలు ఇచ్చి ఉన్నా వాటిని రద్దు చేసి ఆసుపత్రికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.



# హరిజన, గిరిజన, మత్స్య కార గ్రామాల్లో శ్రీ రామనవమి ఉత్సవాలు

## టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
తిరుమల తిరుపతి దేవస్థానములు, సమరసత సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని టీటీడీ హరిజన, గిరిజన, మత్స్య కార వాడల్లో నిర్మించిన రామలయాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించబోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 315 దేవాలయాలలో ఈ ఉత్సవాలు జరుగుతాయి. దీనిలో మనం ప్రకాశం జిల్లా నుంచి 23 రామాలయాలను ఎంపిక చేశారు. ఈ దేవాలయములకు తిరుమల శ్రీవారి పాదాలవద్ద ఉంచి పూజించిన రక్షా కంకణాలు,పద్మావతి అమ్మవారి కుంకుమ, గోవిందనామాలు, పుస్తక ప్రసాదములు, జిల్లాకి చేరుకోవడం జరిగింది. ఈరోజు స్థానిక టిటిడి కల్యాణమండపంలో దేవాలయాల అర్చకులకు శ్రీవారి రక్షా కంకాణాది ప్రసాదములు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రసాదములు శ్రీరామనవమి రోజున దేవాలయాల్లో భక్తులకు పంచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మాప్రచారక్ గొల్లపోతు వేంకటేశ్వర్లు, ఒంగోలు ధర్మాప్రచారక్ మహేంద్ర, టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ నిర్వహించారు.

# ఉపాధి హామీ పథకం సిబ్బందిపై రివ్యూ మీటింగ్

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 4)
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాయంత్రం 3 గంటలకు నిర్వహించారు. ఈ సమావేశము నందు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో లేబర్ టార్గెట్ 5000 వచ్చు లాగున చేయవలసిందిగాను, మిగిలిన పనులు క్యాటిల్ షర్ట్స్ ,ఫారం పాండ్స్ మొదలగు పనులను పూర్తి చేయవలసిందిగా అందరూ ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, ఏపీవో వినయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# వామ్మో..ఇంత దారుణమా

## జగనన్న కాలనీ పేరుతో చేపట్టిన నిర్మాణాలను చూసి విస్తుపోయిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)**

తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో జగనన్న కాలనీ పేరుతో చేపట్టిన నిర్మాణాల్లో జరిగిన అక్రమాలను కళ్లారా చూసి రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విస్తుపోయారు. వివరాలలోకి వెళితే ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, హౌసింగ్ ఎండీ రాజాబాబుతో కలిసి కాలనీని సందర్శించడంతో పాటు లబ్ధిదారులతో మంత్రి మాట్లాడారు. పది అడుగులు ఉండాల్సిన పిల్లర్ నాలుగు అడుగులు కూడా లేకపోవడం, బబుల్ డిజైన్ ను విస్మరించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గోడలు అత్యంత నాసిరకంగా ఉండటం, అనేక ఇళ్లకు పిల్లర్లు కూడా వేయకపోవడంపై అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. సగానికి పైగా బిల్లులు చేసేసుకున్నా ఇళ్ల నిర్మాణం బేస్ మట్టం స్థాయి దాటకపోవడం, అవి కూడా కాలితో తంతే కూలిపోతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఅవుట్ చదును పేరుతో రూ.46.28 లక్షలు డ్రా చేసినా ఒక్క తట్ట మట్టి పోయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మాయమాటలు చెప్పి బ్యాంకు ఖాతాల్లో పడిన నగదుకు కూడా వైసీపీ నేతలు తీసుకుని మోసం చేశారని పలువురు మహిళలు బోరుమన్నారు. పేదలు పది కాలాల పాటు ఉండాల్సిన ఇళ్ల విషయంలో అవినీతికి పాల్పడటం చాలా నీచమైన చర్య అని, దోపీడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు.







# మైనార్టీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ చట్టం

# మైనారిటీ హక్కుల కోసం ఉద్యమించాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)**

వక్ఫ్ సవరణ చట్టం పేరుతో మైనారిటీల హక్కులను హరించేందుకు కేంద్రం యోచిస్తుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు నిర్దేశించిన చట్టాన్ని కాపాడుకునేందుకు మైనారిటీలు అందరు ఐక్యం కావాలని సిపిఎం నాయకులు సూచించారు. హిందుత్వ అజెండాతో ముస్లింలపై విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టాలని వారు పేర్కొన్నారు. శుక్రవారం లౌకిక విలువలు, మైనారిటీ హక్కులు హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా సిపిఎం నగరకమిటి ఆధ్వర్యంలో ఇస్లాంపేట, గాంధీనగర్ ప్రాంతాల్లో కరపత్ర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు ఎండి యాసిన్ మాట్లాడుతూ హిందుత్వ మతోన్మాద ఎజెండా అమల్లో భాగంగా బిజెపి ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. లవ్ జిహాద్, కామన్ సివిల్ కోడ్, వంటి చట్టాలను అమలు చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. మరోవైపు మసీదు విధ్వంసాలు, మూక హత్యలతో హిందుత్వ శక్తులు అరాచకం సృష్టిస్తున్నట్లు దుయ్యబట్టారు. ఇప్పుడు కొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లిమ్ ల ధార్మిక, సామాజికంగా, సాంస్కృతి సంస్థలపై దాడి తలపెట్టిందని ఆరోపించారు. ఈ చట్టం ద్వారా ఆస్తులు కబ్జా చేయటమే కాకుండా ఆస్తుల్ని దుర్మార్గంగా కాజేసేందుకు కుట్ర పన్నుతుందని పేర్కొన్నారు. లౌకిక పార్టీలుగా చెప్పుకుంటున్న టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టాన్ని బలపరచటాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిమ్స్, మైనార్టీ ,క్రిస్టియన్స్ ,దళితులు, మహిళపై హిందుత్వ పేరుతో దాడులు జరుపుతున్నారని. ఈ దాడుల్ని అరికట్టాలని ప్రజలు ఆందోళన చేస్తుంటే ఉంటే, బిజెపి ప్రభుత్వం రాజ్యసభ సభలో వక్ఫ్ బిల్లుకు చట్ట సవరణ చేయటం దుర్మార్గమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో 25 ,29 ,30 నిబంధనకు వ్యతిరేకంగా చట్టం చేయబడిందని. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పటికే ప్రమాదంలో పడ్డాయని. సవరణ చట్టం ద్వారా లక్షల ఎకరాల ఆస్తులను కొల్లగొట్టే కుట్రలను కులమతాలకు అతీతంగా తిప్పికొట్టాలని వారు సూచించారు. ముస్లిం మైనార్టీ హక్కుల కోసం జరిగే పోరాటాల్లో సిపిఎం పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నగరనాయకులు టి .మహేష్, జిలాని భాష, ఎస్ కె పీర్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.






# పేదల ఇళ్లు అంటే అంత అలుసా

## విజిలెన్స్ ఎంక్వయిరీలో 120 కోట్ల అవినీతి నిర్ధారణ జరిగింది
## క్వాలిటీ మీద విచారణ జరిపితే మరో 150 కోట్ల స్కాం వెలుగుజూస్తుంది
## తప్పు చేసిన వాళ్లు ఎంత పెద్దోళ్లయినా ఉపేక్షించవద్దు
## హౌసింగ్ అక్రమార్కులను ప్రజల మధ్య నిలబెట్టాలి
## క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు
## ఇళ్ల నిర్మాణం క్వాలిటీతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)**

తోటపల్లి గూడూరు మండలం వరిగొండ కాలనీతో పాటు పొదలకూరులోని చిట్టేపల్లి తిప్పపై కాలనీని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, హౌసింగ్ ఎండీ రాజాబాబు సందర్శించారు. వరిగొండతో పాటు పొదలకూరులో పేదల ఇళ్ల పనులు జరిగిన తీరును చూసి మంత్రి, ఎండీ విస్తుపోయారు. వైసీపీ నేతలు మాయమాటలతో మభ్యపెట్టారని, నగదు వారి చేతికి ఇచ్చి మోసపోయామని వరిగొండ మహిళలు బోరుమన్నారు. పొదలకూరులో స్థలాల రిజిస్ట్రేషన్ లోనూ పొరపాట్లు ఉన్నాయన్నారు. ఇళ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయని, కఠినచర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి, ఎండీ రాజాబాబు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ పేదలు పదికాలాలు పాటు ఉండాల్సిన ఇళ్లలో అవినీతికి పాల్పడటం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాల నాణ్యతను తేల్చాలన్నారు. నిర్మాణ పనులు కొనసాగిస్తే అవి ఎంత మేరకు పనికొస్తాయో స్పష్టత తేవాలన్నారు. ఒక్క చిన్న బంగారు ఉంగరాన్ని దొంగతనం చేస్తే, నిందితుడిని పోలీసులు మీడియా ముందు నిలబెట్టి చేతిలో దొంగ అని రాసి పలక పెడతారన్నారు. ఇప్పుడు ప్రజల సొత్తు కోట్లాది రూపాయలు కాజేసిన వారికి ఏ శిక్ష వేయాలన్నారు. పేదల సొంతింటి కల నెరవేరకకుండా అక్రమాలకు పాల్పడిన వారిపై తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు.తప్పు చేసిన వారిపై ఇప్పుడే చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో పొరపాట్లు జరగకుండా అరికట్టవచ్చన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి తన కరోనా హౌస్‌ను మాత్రం విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న సామగ్రితో కోట్లాది రూపాయలు వెచ్చించి విలాసవంతంగా నిర్మించుకున్నాడు. పేదలు మాత్రం నాసిరకంగా నిర్మించిన ఈ ఇళ్లల్లో కష్టాలు అనుభవించాలా, పూరి గుడిసెలో పుట్టిన కాకాణి ఈ రోజు ఎన్ని బంగ్లాలు కట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు..వారి అవినీతి దాహంతో గూడులేని వారి మారిన పేదల పరిస్థితి ఏంటి అన్నారు. పది అడుగుల మేర వేయాల్సిన పిల్లర్ ను వరిగొండలో మూడు అడుగులు కూడా వేయలేదు. అనేక ఇళ్లకు అసలు పిల్లర్లు వేయడమే విస్మరించారు . లేఅవుట్ ను చదును చేయకుండానే46.28 లక్షలు బిల్లు చేసుకున్నారు. ఆప్షన్ 1,2 లో మంజూరైన ఇళ్లకు కూడా లబ్ధిదారులను మభ్యపెట్టి నగదు తీసేసుకున్నారు..ఇళ్లు మాత్రం కట్టకుండా మోసం చేశారు. పొదలకూరు చిట్టేపల్లి తిప్పలోనూ అదే పరిస్థితి. పిల్లర్ కు బేస్మెంట్ కు సంబంధం లేకుండా పనులు చేశారు. 900కి పైగా ఇళ్ల నిర్మాణం చేపడితే ఇప్పటికి పూర్తయింది ఒక్కటేనన్నారు. గ్రావెల్ గుట్ట అయిన చిట్టేపల్లి తిప్పపై చేపట్టిన కాలనీకి మర్రిపల్లి నుంచి గ్రావెల్ తోలినట్లు కోట్ల రూపాయలు బిల్లులు చేసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజల సొత్తు దోపిడీ చేసే హక్కు ఎవరిచ్చారన్నారు. తప్పు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు ఇళ్లన్నీ నాణ్యతతో పూర్తి చేసే వరకు వదిలిపెట్టొద్దన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని పేదల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



## స్వామిదాసు స్కూలు ముందు స్పీడ్ బ్రేకర్‌ను తీయవద్దు

### మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)**

పిల్లలకు ప్రమాదాలు తరచుగా అవుతున్నాయని స్వామిదాసు స్కూలు ముందు పేరెంట్స్, యాజమాన్యం నిర్మించిన స్పీడ్ బ్రేకర్‌ని తీయవద్దని మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ సిబ్బందికి సూచించారు. జన్మదినం అయినా కూడా కార్యాలయంలో బిజీగా గడిపారు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ. అనాథరైజ్డ్ కట్టకూడదు ప్రభుత్వ స్టాండర్డ్స్ అనుగుణంగా అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. మినీ బైపాస్ నుంచి బాలాజీ నగర్‌ని అనుసంధానం చేస్తూ కాల్వకట్టపై 16వ డివిజన్ నందు నిర్మించిన బ్రిడ్జి వలన తరచుగా స్వామి దాసు స్కూల్ పిల్లలు ఆక్సిడెంట్లు గురవుతున్నందున పేరెంట్స్, స్కూల్ యాజమాన్యం,రెండు స్పీడ్ బ్రేకర్లపై రోడ్డుపై నిర్మించింది. మున్సిపల్ సిబ్బంది వాటిని తొలగించడానికి చేరుకోగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఇది విద్యార్థులకు ప్రాణాలకు సంబంధించిన విషయమని, తిప్పి పంపించారు. మున్సిపల్ కమిషనర్ నెల్లూరు మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ శాఖ మంత్రి,సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ వాటి ఆవశ్యకతను తెలియజేస్తామని చెప్పి ప్రస్థుతానికి నిలపవలసినదిగా తిప్పి పంపించారు. అనంతరం కమిషనర్ కలిసి స్కూలు నుంచి బయటికి వచ్చే క్రమంలో బైపాస్ నందు నుంచి వచ్చిన వెహికల్స్ వల్ల తరచుగా యాక్సిడెంటుకి గురి అవుతున్నాయని వాటిని సందర్శించి తొలగించకుండా యధావిధిగా ఉంచాల్సిందిగా కోరారు. మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ తక్షణమే స్పందించి వెంటనే అధికారులను పంపి పరిశీలించి అనధికారం కట్టడం ఏమీ రోడ్లమీద నిర్మాణం ఉండకూడదు. కాబట్టి ప్రభుత్వ స్టాండర్డ్స్ ప్రకారం అదే స్థానంలో స్పీడు బ్రేకర్లని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొత్తగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసే వరకు పాత వాటిని తొలగించవద్దని జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అభ్యర్థించారు.

## వెంకటగిరి ఎంపీడీఓ పై ఫిర్యాదు

### ఉమ్మడి నెల్లూరు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ, పారవోలు ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి వైసీపీ నేతలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)**

గత నెలలో 29వ తేదీన జరిగిన సర్వసభ సమావేశం కార్యక్రమంలో పారవోలు సెగ్మెంట్ ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి పాల్గొన్నారు. ఈ క్రమంలో తన కేటాయించిన సీట్ నుంచి అవమానపరిచి పోలీసులు చేత బయట నెట్టేశారన్నారు. మండల ఉన్నత శాఖ అధికారుల ముందు జరిగిన అవమానం చాలా బాధాకరమని పేర్కొంటూ ఎంపీడీవో పై ఫిర్యాదు చేశామని తెలిపారు. రూరల్ పరిధిలో మహిళా ప్రతినిధికి అవమాన జరగడం చాలా బాధాకరమైన విషయం. ఇలాంటి సంఘటన మరో ప్రజా ప్రజా ప్రతినిధులకు జరగకుండా ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తనకు జరిగిన అవమానంపై మహిళగా చాలా బాధపడుతున్నాను, తనకు న్యాయం చేయాలని కోరాను.

## అనుమతులు లేకుండా ఈవెంట్స్ చేయకూడదు

### శ్రీరామ నవమి సందర్భంగా నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాలు పాటించాలి

### సంగం పోలీస్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు సూచించిన సీఐ వేమారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)**

నెల్లూరు జిల్లా ఎస్పి జి కృష్ణ కాంత్ ఆత్మకూరు డివిజనల్ డిఎస్పి కే.వేణుగోపాల్ ఆదేశాలు సూచనలతో రానున్న శ్రీరామనవమి పండుగను ఉద్దేశించి పలు సూచనలు చేసినట్లు సీఐ వేమారెడ్డి తెలిపారు. ఈ నెల ఆరవ తేదీన శ్రీరామనవమి పండుగ సందర్భంగా, అప్పటి నుండి పలు గ్రామాలలో నిర్వహించే ఉత్సవాల సందర్భంగా అనుమతులు లేకుండా ఈవెంట్స్ గాని అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు వంటి పలు కార్యక్రమాలను నిర్వహించరాదని సూచించారు. ఉత్సవాల సందర్భంగా రికార్డింగ్ డ్యాన్సులు, డైమండ్ డబ్బా,అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పవిత్రమైన శ్రీరామనవమి పండుగను వివాదాలు లేకుండా జరుపుకోవాలని తెలుపుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)

గృహ నిర్మాణ కార్యక్రమంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అధిగమించి అర్హత గల ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి , రాష్ట్ర దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు అన్నారు. శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి మంత్రి పార్థసారథి టీపీ గూడూరు మండలంలోని వరిగొండ, పొదలకూరు మండలంలోని చిట్టేపల్లి తిప్ప గ్రామాల్లోని పేదల గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం జెడ్పి హాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సర్వేపల్లి, కావలి ,కోవూరు, ఉదయగిరి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, నుడా చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ యం డి రాజబాబు, జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ లతో కలసి జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతి గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ పేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు మొత్తాలను మంజూరు చేశామన్నారు. ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, ఆదివాసి గిరిజనులకు లక్ష రూపాయల వంతున మంజూరు చేసామన్నారు. ప్రస్తుతమున్న అధిక ధరలను దృష్టిలో ఉంచుకొని పేద ఎస్సీ,ఎస్ టి, బీసీలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ గృహ నిర్మాణ యూనిట్ కాస్ట్ ను 1.8 లక్షల నుండి 2.5 లక్షల వరకు పెంచామన్నారు. గృహ నిర్మాణ శాఖలో ఎటువంటి నిధుల కొరత లేదని, క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతాయన్నారు. రాబోవు సంవత్సరం 2026 మార్చి ఆఖరుకు లక్ష్యంగా నిర్ణయించుకున్న గృహాలను పూర్తి చేయవలసి ఉందన్నారు. పి ఎం ఏ వై 2 లో నిర్దేశించుకున్న నిర్మాణాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రీ డిజైన్ చేసి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు అలాగే జల్జీవన్ మిషన్లో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలను



అనుసంధానం చేసి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం నరేగా పనులలో చేరిస్తే రాష్ట్రస్థాయిలో మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అమాయక గిరిజనులను మోసం చేసి ఇళ్లు నిర్మించకుండానే ఆయా మొత్తాలను దిగమింగిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. క్రిమినల్ కేసులు పెట్టేందుకు సైతం వెనుకాడేది లేదన్నారు. అదేవిధంగా శాఖపరంగా సరైన పర్యవేక్షణ లేనందున అవకతవకులు జరిగాయన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై శాఖపర చర్యలు ఉంటాయన్నారు. తప్పు చేయని, నిజాయితీగల ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

**మూడు ఆప్షన్లతో హౌసింగ్ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారు....**
**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

మంత్రి రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేదలకు గృహ నిర్మాణాలు చేసినప్పటికీ, గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ కార్యక్రమంను పూర్తిగా అభాసుపాలు చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంను భ్రష్టు పట్టించిన విధంగానే, మూడు ఆప్షన్లతో హౌసింగ్ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారన్నారు. అనుభవం లేని కాంట్రాక్టర్లకు నిర్మాణ కార్యక్రమాలు అప్పగించడంతో అవకతవకలు



జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను ఏమేరకు పూర్తి చేయవచ్చో పరిశీలన చేయాలన్నారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అమాయక గిరిజనులను మోసం చేసిన అవినీతి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు 70 శాతానికి పైగా పునాదులు పనికిరాని స్థితిలో ఉన్నాయన్నారు. వాటిని ప్రత్యేక ఇంజనీర్ల బృందంతో పరిశీలన చేయించి తదనగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. విజిలెన్స్ విచారణలో తేలిన 120 కోట్ల అవినీతి సొమ్మును తిరిగి రాబట్టాలన్నారు. భవిష్యత్తులో మరెవరు ఈ విధమైన చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 2500 నిర్మాణాలకు గాను కేవలం 640 మాత్రమే పూర్తయ్యాయన్నారు. అసంపూర్తి నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో డెల్టా ప్రాంతం అధికంగా ఉన్నందున ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని చోట ప్రైవేటు స్థలాలు కొనుగోలు చేయటానికి చర్యలు చేపట్టాలన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ నియోజవర్గంలో 9400 మంది లబ్ధిదారులు ఇళ్లు కావాలని డిమాండ్ ఉందన్నారు. అవసరమైన వారికి రెవెన్యూ అధికారులు నిర్ణీత సమయంలో పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు.

# మే 20లోగా అన్ని పనులు పూర్తి కావాలి

### 40 పనులను వెంటనే ప్రారంభించాలి

### 303 పనులకు సంబంధించి అధికారులతో సమీక్ష

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 4)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇటీవల శంకుస్థాపన చేసిన, నిర్దేశించిన 303 పనులను మే 20లోగా పూర్తి చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో 303 పనులకు సంబంధించిన పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటి వరకు ప్రారంభం కాని 40 పనులను గుర్తించి వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వీటిని ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యత పరంగా ఎటువంటి రాజీ పడేది లేదని, నిర్దేశించిన ప్రమాణాలు కనుగొని పనులు ప్రారంభించాలన్నారు. క్యూరింగ్ విషయంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. పనులు పూర్తి కాగానే వీటిని స్థానిక ప్రజలు, నాయకుల చేత ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్ శేషగిరిరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కరేడు వద్ద ప్రమాదం పై కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ అంకమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 4)

మండలంలోని కరేడు గ్రామం చైతన్య నగర్ పల్లె కారులు అయిన సింగోతు శ్రీను సన్ఆఫ్ వెంకటరమణయ్య వయస్సు 28 సంవత్సరాలు అను అతను ఏప్రిల్ 2వతేదీన రాత్రి 8 గంటల సమయంలో కరేడు హై స్కూల్ రోడ్డు వద్ద నుండి కొత్త పల్లె పాలెం పోవడానికి తన స్నేహితులతో కలిసి ఆగి ఉన్న మోటార్ సైకిల్ ఎక్కుతున్న క్రమంలో అదే మార్గంలో కరేడు నుండి కొత్త పల్లె పాలెం వెళుతున్న మినీ ట్రక్కు ఆటో డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా హారన్ కొట్టకుండా నడుపుకుంటూ వచ్చి శ్రీనును వెనుక వైపు నుండి బలంగా ఢీకొనగా శ్రీను రోడ్డుపై పడి స్పృహ కోల్పోయాడు. శ్రీనును చికిత్స నిమిత్తం గుంటూరులోని లలిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు చేర్పించగా డాక్టర్ ఎంత చికిత్స చేసినను అతనిని బతికించడం కష్టము అని చెప్పేసరికి శ్రీను యొక్క కుటుంబ సభ్యులు శీనుని స్వగ్రామానికి అంబులెన్స్‌లో తీసుకుని వస్తూ ఉండగా ఈ నెల 4వ తేదీన తెల్లవారుజామున 6.30 గంటల సమయంలో ఉలవపాడు దగ్గరికి వచ్చే సరికి శ్రీను మృతి చెందాడు. అనంతరం చర్యల నిమిత్తం శీను వాళ్ళ నాన్న అయిన వెంకట రమణయ్య ఉలవపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి రిపోర్ట్ ఇవ్వగా ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# సర్పంచ్ తోకల బాలకృష్ణకు నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఏప్రిల్ 4)

మండలంలోని ఇమ్మడిచెరువు గ్రామం వైసీపీ సర్పంచ్ తోకల బాలకృష్ణ నిన్న బెంగళూరులో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ మండల నాయకులతో కలిసి తోకల బాలకృష్ణ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మృతికి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాలకృష్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకటరత్నం, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఎర్రబోయిన నాగూర్ యాదవ్, కాకర్ల వెంకటేశ్వర్లు,పోల్లా సుబ్రహ్మణ్యం, ఆవుల తిరుపతిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గూడూరి అనిల్ బాబు, సర్పంచ్‌లు తాతపూడి సురేష్‌బాబు, గోన జేమ్స్, రామన భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ గురవయ్య, కుప్పనబోయిన వెంకటరామయ్య, నాని, సర్పంచ్ గోడి నారాయణరెడ్డి, తమ్మినేని శివరామిరెడ్డి, రాయల్ల బ్రదర్స్, మర్రి వెంకట నారాయణ, కారుమంచి బాలసిద్దయ్య, కొల్లిబోయిన పెద గురవయ్య, కేసరి వెంకటరెడ్డి, చిన్న పీరయ్య, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచా సామగ్రి స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 4)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మురళీకృష్ణ ఫ్యాన్సీ షాపులో దీపావళి టపాసులను నిల్వ చేసి విక్రయిస్తున్న పైడిమర్రి మురళీకృష్ణను కనిగిరి ఎస్ఐ శ్రీరాం తన సిబ్బందితో కలిసి దాడి చేసి సుమారు రూ.30,000 విలువ చేసే క్రాకర్స్, టపాసులను సీజ్ చేశారు. దుకాణదారుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అక్రమంగా దీపావళి టపాసులను నిల్వ ఉంచిన, విక్రయించినా, అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను ఆయన హెచ్చరించారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పై అభ్యంతరాలు స్వీకరించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, తహసీల్దార్ టి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 4)

మండలంలోని చాకిచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని సుబ్బారాయుడు సత్రం రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విషయంలో గ్రామస్తుల అభ్యంతరాలు, సూచనల నిమిత్తం శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ వి.విజయమ్మ అధ్యక్షతనలో గ్రామ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ రైల్వే, ఇరిగేషన్ అధికారులతో కలిసి పాల్గొని గ్రామస్తుల అభ్యంతరాలు స్వీకరించారు. అనంతరం సుబ్బారాయుడు సత్రం రైల్వే గేట్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించి క్షేత్ర స్థాయిలో గల పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ఎమ్మార్వో టి శ్రీనివాసులు, సచివాలయ సెక్రెటరీ వంశీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాలలో లోపాలున్నాయి జెడ్పీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 4)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కొండ బత్తిన మాధవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో లోపాలు ఉన్నాయని, ఫీల్డ్ అసిస్టెంట్లు పాత ఫోటో ఉపయోగించి కొత్తగా పని చేసినట్టు ఆ ఫోటోలను ఉపయోగిస్తున్నారని, వాటిని సరిచూసుకోవాలని ఎంపీడీవోకు వివరాలతో కూడిన పత్రాలను ఆమెకు అందజేశారు. అదేవిధంగా గుహనిర్మాణ శాఖపై కూడా ఆరోపణ వస్తున్నాయని, అటువంటి వాటికి అధికారులే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఎంపీపీ మాధవ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అధికారులను కోరారు. కే అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్ రెవిన్యూ శాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రహారం జగనన్న కాలనీ, స్థానిక గుడి ఎదురు స్థలం గురించి రెవెన్యూ శాఖ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని, దానిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తహసీల్దార్ అర్జీ ఇచ్చి చాలా కాలం అయినా ఇప్పటి వరకు స్పందన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు వివరాల తెలుపుతారని ఆర్ఐని నిలదీశారు. ముందుగా ఆయా శాఖ అధికారులు వారి శాఖ పరిధిలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల వివరాలు సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, ఈఓఆర్‌డి నాగేశ్వరరావు, ఏవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# డాక్టర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 4)

ఏపి మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులైన డాక్టర్ స్వర్ణగీతను పొదిలి పట్టణంలోని ఆమె నివాస గృహంలో పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెను శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తలమల్ల గ్రామ టీడీపీ నాయకులు గోగినేని వెంకట్రావు, అన్నవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కట్ట బ్రహ్మారెడ్డి, పట్టణంలోని పదో వార్డు కన్వీనర్ జంగం కొండయ్యలు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com